# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 23 జూలై, 2022.**

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 2020 వరదల సమయంలో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి, నిత్యావసరాలు సరఫరా చేసిన మర పడవలు, లాంచీ నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగు బిల్లులు చెల్లించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఇంతవరకు పాత బకాయిలు చెల్లించకపోవడం శోచనీయం. దీనిపై ఆందోళన సాగుతున్నది.

2020 సంవత్సరం ఆగస్టులో భారీ వర్షాలు, వరదలకు ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బాధితులకు సేవలందించిన పడవలు, లాంచీ నిర్వాహకులు, చిన్న చిన్న హోటళ్ళు నడిపేవరికి 2 ఏళ్ళు కావస్తున్నా, 4 కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు. పైగా తాజా వరదల నేపథ్యంలో మళ్ళీ బోట్లను ఉపయోగిస్తున్నారు. బకాయిలు చెల్లించాలని బోట్ల నిర్వాహకులు కోరుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం దారుణం. పునరావాస సహాయ కార్యక్రమాలు సజావుగా సాగాలంటే బోర్లు, మర పడవలు, లాంచీలు అనివార్యం. కావున వారికి వెంటనే బకాయిలు చెల్లించాలని, వరద సహాయ కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి